quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 246 | గురువారం, మే 30 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## నేటితో ముగియనున్న చివరిదశ

# ఎన్నికల ప్రచారం

**కన్యాకుమారి,(క్విక్ టుడే) :** దేశవ్యాప్తంగా గురువారంతో ఎన్నికల ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఏడోదశ ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయి. ఇందులో ప్రధాని మోడీ పోటీ చేస్తున్న వారణాసి కూడా ఉంది. ఈ క్రమంలో ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో సేదదీరనున్నారు. మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేందుకు ప్రధాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30

మిగతా 2లో...





## ప్లాస్టిక్ రహిత జోన్‌గా

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ
- అధికారులతో సీమక్షలో సిఎస్ శాంతికుమారి ఆదేశాలు



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుదవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు,

మిగతా 2లో...

## సుమారు 1200 మంది

# ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్రతిపక్ష నేతలపైనే దృష్టి
- వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు,

మిగతా 2లో...

## వికసిత భారత్..వికసిత

# బెంగాల్ కూడా ముఖ్యమే

- బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది
- మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది
- చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి

**కోల్‌కతా,(క్విక్ టుడే) :** పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీ వినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో






కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు.

మిగతా 2లో...

## కేజ్రీవాల్‌కు

## సుప్రీంలో చుక్కెదురు

- మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో
- 2న యధావిధిగా లొంగిపోవాలని ఆదేశం




**న్యూఢిల్లీ,ఢిల్లీ,(క్విక్ టుడే) :** ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజీవ్రాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజీవ్రాల్‌కు ఇచ్చింది. కేజీవ్రాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజీవ్రాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు.

## కవితపై ఈడి ఛార్జిషీట్‌ను

# పరిగణించిన కోర్టు

- చార్జిషీట్ నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే) :** ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను

మిగతా 2లో...

## దశాబ్ది ఉత్సవాలపై

# ముమ్మర కసరత్తు

- తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు
- సిఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన



**హైదరాబాద్,(క్విక్ టుడే) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మ రం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం కూడా రూపుదిద్దు కుంటోంది. ఈ క్రమం లో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరూ చర్చించారు. . మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూప కల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపక ల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమం త్రి భట్టి విక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి

మిగతా 2లో...

## కేరళలోకి నైరుతి

# ఆగమనం..

**న్యూఢిల్లీ(క్విక్ టుడే) :** ఈశాన్య రాష్ట్రాల్లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించగా.. ఉత్తరాది రాష్ట్రాలను మండుటెండలు వణికిస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ చల్లటి వార్త చెప్పింది. మరికొద్దిగంటల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికంటే ముందే నైరుతి వస్తుండటంతో ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేరళను నైరుతి తాకిన నాలుగైదు రోజుల్లోనే ఏపీ, తెలంగాణకు కూడా విస్తరిస్తాయని వాతావరణ నిపుణులు వెల్లడించారు. నైరుతి రాకతో అగ్నిగోళంలా మండుతున్న రాష్ట్రాలు చల్లబడనున్నాయి. నైరుతి రుతుపవన కాలంలో వర్షాలు దంచికొట్టనున్నాయని పేర్కొన్నారు. గతేడాది రుతుపవనాలు అంచనా వేసిన సమయానికంటే ఆలస్యంగా వచ్చాయని, ఇప్పుడు మాత్రం రుతుపవనాల వ్యాప్తికి వాతావరణం అనుకూలంగా ఉందని చెప్పారు. కాగా.. ఉపరితల ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో వారంరోజులుగా అక్కడక్కడా అడపాదడపా పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.

(మొదటి పేజీ తరువాయి)

# నేటితో ముగియనున్న చివరిదశ



సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరిపింది.

అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.

## సుమారు 1200 మంది



జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

## కవితపై ఈడి ఛార్జిషీట్‌ను

రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్ 3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెటట్నున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి.

## ప్లాస్టిక్ రహిత జోన్‌గా



గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎ÷–లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ఎ÷–లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే పక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## వికసిత భారత్..వికసిత

ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలను కుంటోందనన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటు దారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు.

## దశాబ్ది ఉత్సవాలపై



రేవంత్ సమీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉం డనున్నాయి. కాకపోతే.. గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉద్య మం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.














PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# గ్రూప్ -1 పరీక్షలకు ఏర్పాట్లు

- సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా వసతులు
- పరీక్ష కేంద్రం చుట్టూ నిఘా వ్యవస్థ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో మే 29(క్విక్ టుడే) :** గ్రూప్ -1 పరీక్షలకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 8875 మంది పరీక్షలు హాజరుకానున్నారని ఇందు కుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష జరిగే రోజు ఉద యం తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలి ంచాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళానికి గురి కాకుండా ఒక ప్రధాన గేటు ద్వారానే పరీక్షా కేంద్రం లోప లకు వెళ్ళు విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు. జూన్ 9న 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించాలని 10 గంటలకి పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేయ్యాలని ఆదేశించారు. అభ్యర్డులు బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా నిర్వహించాలని సూచించారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాలలోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాలలో తగిన బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పటిష్టమైన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని కేంద్రాల వద్దకు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల కిటికీలు వద్ద నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఈ విధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్ పేపర్ లీకేజ్ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్ చీఫ్ సూపర్డెంట్లు సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, టి జి పి ఎస్ సి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జగన్మోహన్ రాజు, డి.ఎస్.పి రెహమాన్, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్పాట్ బృందాలు రూట్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ బిల్ కలెక్టర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 29. (క్విక్ టుడే ) :** విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో కమిషన్ పద్ధతిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ ఎలక్ట్రిసిటీ సూపరిండెంట్ ఇంజనీర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గతంలో ఒక పిఆర్ కు రూరల్ ప్రాంతంలో 2-75 పైసల, టౌన్లలో రెండు రూపాయల చొప్పున కమిషన్ పద్ధతిలో ఇచ్చేవారు. దీనితో పట్టణ ప్రాంతాల్లో సుమారు



నెలకు 12000, గ్రామీణ ప్రాంతాల్లో ఆరువేల రూపాయలు వచ్చేది. దీనితో గత 25 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా 650 మంది బిల్ కలెక్టర్లు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహవసరాల విద్యుత్ చార్జీలు జీరో బిల్లు రావడంతో బిల్ కలెక్టర్లకి కలెక్షన్ లేక కమిషన్ రావడంలేదని కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు తిరుమల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత రెడ్డి, ఎస్ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిలా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 29 (క్విక్ టుడే) :** అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. బుధవారం కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖని నందు గల బుక్స్ గోడౌన్ నందు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని



జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు. పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ.నాగరాజ శేఖర్, యస్ కె.సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్న గెలుపొందడం ఖాయం

**ఓటేసిన గ్రాడ్యుయేట్ ఓటర్లందరికి కృతజ్ఞతలు - డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 29. (క్విక్ టుడే ) :** నల్లగొండ-ఖమ్మం- వరంగల్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ధీమా వ్యక్తం చేశా రు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నకు అండగా నిలిచారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటేసిన గ్రాడ్యుయేట్ ఓటర్లందరికి ఈ సందర్భంగా శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న ఓడించడానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నేతలు అనేక కుట్రలు, కుతంత్రాలు పన్నారని విమర్శించారు. ఈ రెండు పార్టీలు డబ్బులు పంచి గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రలోభావాలకు గురిచేశాయని విమర్శించారు. అయినప్పటికీ గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తీన్మార్ మల్లన్నకే మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఓటమి భయంతో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయ మని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమి భయంతో కాంగ్రెస్ డబ్బులు పంచుతూ ఓటర్లను ప్రలోభావాలకు గురిచేసిందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యానించడం పట్ల శంకర్ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. పోలీసు రాజ్యం నడుస్తుందని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖం డించారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి పోలీసు రాజ్యం నడిపింది మీరు కాదా అని ప్రశ్నించారు. అధికారం కోల్పో యిన తర్వాత జగదీష్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లా డుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిరు ద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ విస్మరించి ందని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా మోసం చేసిందని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమాన్ని, నిరుద్యోగుల ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ త్వరలో కనుమరుగవుతుందని, జగదీష్ రెడ్డి వేరే పార్టీని వెతుక్కోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ప్రజా పాలన సాగిస్తూ ముందుకు పోతుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ నేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్, కె.వి.ఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు



**అమరావతి:** విదేశ్ర పర్యట ముగించుకుని చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ తర్వాత సైలెంట్‌గా ఉన్న టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు తొలిసారి స్పందించారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి..? అనేదానిపై ఒకే ఒక్క మాటలో చెప్పేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన చంద్ర బాబు.. టీడీపీ ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 31న 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజక వర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెం ట్లతో సమావేశం నిర్వహించ నున్నట్టు చంద్రబాబు తెలిపారు. బుధవారం అమెరికా నుంచి వచ్చీ రాగానే చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. జూన్ 1వ తేదీన జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకు వెంటనే ఏర్పాట్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పోస్టల్ బ్యాలెట్‌ల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్‌లపై వెంటనే వైసీపీ చేస్తున్న రాద్ధాంతం పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# చెరువులు, కుంటలు కబ్జాదారుల నుంచి కాపాడి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి

**-మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు డిమాండ్**



**చెన్నూర్, మే 29. క్విక్ టుడే న్యూస్ :** మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని,అడిషనల్ కలెక్టర్,మత్స్య శాఖ ఎ.డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ.జిల్లాలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా భూముల ధరలు పెరిగే సరికి భూకబ్జాదారుల నుండి చెరువులు కుంటలు కాపాడాలి.నాణ్యమైన ఉచిత చేప,రొయ్య పిల్లలు మత్స్యకారులకు అందించాలి.ఉచిత చేప పిల్లల్లో అవకతవకలు జరగకుండా చూడాలి.ప్రతి సొసైటీ అకౌంటులో పది లక్షల రూపాయలు ఇవ్వాలి.మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి.మత్స్యకారులలో ఉన్న వాడ బలిజ మత్స్యకారులకు సొసైటీ,లైసెన్సులలో ప్రాతినిధ్యం కల్పించి,ప్రభుత్వ పథకాల అందే విధంగా చూడాలి.మృగశిర కార్తెను చేపల పండుగగా జరపాలి.మత్స్యకాలలోని వాడ బలిజలకు సర్వేలు చేసి వాడ బలిజ కుల సర్టిఫికెట్లు అందిం చాలి.మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్ 5000 కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేయాలి.మత్స్యకా రులకు ఇన్సూరెన్స్,ఎక్స్గ్రేషియా సులభతరంగా అందించాలి.50 సంవత్సరాల నుండి మత్స్యకారుల కు ప్రతినెల 5000 రూపాయలుపింఛన్ ఇవ్వాలి.మండల,జిల్లా, గ్రామాల్లో చేపల మార్కెట్లు ఏర్పాటు చేయాలి.మత్స్యకారుల విద్య వైద్య రంగాల్లో అభివృద్ధికి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బోడంకి మహేష్ జిల్లా అధ్యక్షులు,జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రాజేష్,పట్టణ అధ్యక్షులు గగ్గూరి సత్తన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి బొడెంకి కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజేష్,సంఘం నాయకులు గగ్గూరి రాజు,నాగుల రమేష్,బద్ది దేవేందర్, తిరుపతి,గుమ్ముల శ్రీనివాస్,పాయిరాల రాములు,ఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ లాంటి ప్రధాని మనకు అవసరం లేదు

**కోల్‌కతా ర్యాలీలో మమతా బెనర్జీ విమర్శలు**

**కోల్‌కతా:** భారతదేశానికి నరేంద్ర మోదీ లాంటి ప్రధానమంత్రి అవసరం లేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. తాను ఎంతోమంతి ప్రధానమం త్రులతో కలిసి పని చేశానని, కానీ మోదీ లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని దుయ్యబ ట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయకూడదని, అల్లర్లను ప్రేరేపించకూడదని విమర్శించారు. తాను బయోలాజికల్‌గా జన్మించలేదని, ఒక లక్ష్యం కోసం ఆ దేవుడే తనని ఈ భూమి మీదకు పంపించాడని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆమె ఈ విధంగా స్పందించారు. కోల్‌కతాలో నిర్వహించిన ఓ ర్యాలీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. 'ఒకరే మో ప్రధాని మోదీ దేవుళ్లకే దేవుడు అంటారు. ఒక నాయకుడేమో సాక్షాత్తు ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడని చెప్తాడు. ఒకవేళ మోదీ దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయకూ డదు. దేవుడు అల్లర్లను ప్రేరేపించకూడదు. కావాలంటే ఆయన కోసం ఒక గుడి నిర్మించి, తరచూ పూజలు నిర్వహిద్దాం. పువ్వులు, ప్రసాదాలు సమర్పిద్దాం. ఒకవేళ ఆయన కోరుకు ంటే ఢోక్లా కూడా అందజేద్దాం' అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ.. 'నేను అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు వంటి ప్రధానమంత్రులతో కలిసి పని చేశాను. కానీ.. మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. అలాంటి ప్రధాని దేశానికి అవసరం లేదు' అని తీవ్ర స్థాయిలో మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు.

## నిషేధిత ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల,స్పూన్లు, కప్ లు, ట్రే లు మొదలైన వస్తువులు అమ్మే బట్టల బజార్ వరంగల్ వ్యాపారస్తుల దుకాణదారుల పై ఆకస్మిక తనిఖీలు





**వరంగల్ జిల్లా :** వరంగల్ మున్సిపాలిటీ మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ నియంత్రణ మండలి అధికారులు మరియు వరంగల్,హనుమకొండ జిల్లాల వినియోగ దారుల సంఘాల సమాఖ్య అధ్వర్యంలో నిషేధిత ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల,స్పూన్లు, కప్ లు, ట్రే లు మొదలైన వస్తువులు అమ్మే బట్టల బజార్ వరంగల్ వ్యాపారస్తుల దుకాణదారుల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు . ఈ దాడులలో షణ్ముఖ,హనుమాన్,లేపాక్షి,సుధా, ఎస్ ఆర్ ,ఉత్తమ్, భవానీ , హరి ఓం, హరీష్ మొదలైన 12 దుకాణాలపై మునిసిపల్ అధికారి సంపత్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది సుభాస్ లు కేసులు,జరిమానాలు వేసి నిషేధిత అక్రమ సరుకులను స్వాదీనం చేసుకున్నారు ఈ కార్యక్రమం లో ,హనుమకొండ,కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు మరియు రాష్ట్ర క్యాట్కో ఉపాధ్యక్షుడు డాక్టర్ ఠాగూర్ రతన్ సింగ్ మరియు క్యాట్ కో రాష్ట్ర కార్యదర్శి వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కార్పోరేషన్ కన్వీనర్ కోడిమ్యాల శ్రీనివాస్ రావు,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మైస వసంత ,విజిలెన్స్ కమిటీ మెంబర్ లు నాగెల్లి సారంగం,బెజ్జంకి ప్రభాకర్ , సిటీ ఇన్చార్జి సిలువేరు శ్రీనివాస్ ,కుమారస్వామి,వెంకటేశ్వర్లు,రాజు 30 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం పూజారుల ధర్నా

**వరంగల్ జిల్లా :** సమ్మక్క-సారమ్మల గద్దెల ముఖ ద్వారం ఎదుట నల్ల బ్యాడ్జీలతో ధర్నా చేపట్టిన మేడారం పూజారులు.వరంగల్ సెంట్రల్ జైల్ ఎదురుగా 1014 గజాల స్థలాన్ని మేడారం ఆలయ సౌకర్యాల కోసం 1993 సంవత్సరంలో కేటాయించిన దేవాదాయ శాఖ. ఆ భూమిలో ఏర్పాటు చేసిన ధార్మిక భవనాన్ని భద్రకాళి ఆలయ అర్చకులు, అధికారులు వేద పాఠశాల పేరుతో దక్కించుకుంటున్నారని ఆరోపిస్తున్న పూజారులు.

## భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి



**వరంగల్ జిల్లా :** వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి , నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

## 29,,5,2024 రోజున శ్రీమతి శ్రీ కొండా సురేఖ మురళీధర్ రావు పటేల్ దంపతుల పెల్లి రోజు పురస్కరించుకొని పండ్ల పంపిణీ కార్యక్రమం కంచి మనోహర్ పటేల్ ఆధ్వర్యంలో

**వరంగల్ :** శ్రీ వాసవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన బడు శ్రీ ఎలగందుల అమృత స్మారిక వృద్ధాప్యం కేంద్రంలో 39వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వృద్యాప కేంద్రంలోని వృద్ధులకు కేక్ కట్ చేసి ఫలాలను అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో 39 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంలో కంచి మనోహర్ పటేల్. మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ కార్యక్రమం చేస్తున్నాము కొండ దంపతు లు శ్రీ కొమురెల్లి మల్లన్న అనుగ్రహ ఆశీస్సులతో నిండు నూరేళు వర్ధిల్లాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను కార్యక్రమం పూజారి సత్యనారాయణ పటేల్. మాదాసు విజయ పటేల్. తోట కరుణాకర్ పటేల్. ఆకుల నరేష్ పటేల్. మేడిది సంపత్ పటేల్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన

**తానూర్ :** మండల కేంద్రంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఈఓ సంఘవి రైతులకు విత్తనాల కొనుగోలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తనాలు కొనుగోలు చేసేటపుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సు వున్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కోనలని,దళారుల మాయమాటలు నమ్మి నకిలీ, లూజు విత్తనాలు కొనవద్దని అలాగే తప్పని సరిగా రసీదు తీసుకోవాలన్నారు.పంట కాలం పూర్తయ్యే వరకు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదు, విత్తన సంచి జాగ్రత్తగా ఉంచాలనికొనుగోలు చేసిన ఎరువుల విషయంలో అనుమానం వస్తే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్ లో ఘనంగా మంత్రి కొండా దంపతుల పెళ్లి రోజు వేడుకలు

**వరంగల్ న్యూస్:** 22వ డివిజన్ పోచమ్మమైదాన్ ప్రాంతంలో ఎన్ సిఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షులు అబ్రాహాము ఆధ్వర్యంలో కేక్ కటింగ్,పండ్ల పంపిణి నిరుపేదలకు పంపిణి చేసినారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు పెళ్లి రోజును పురస్కరించుకొని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు, కాలనీవాసులకు కేక్ కటింగ్ పండ్ల పంపిణీ చేసినారు. ఎంతో ఉత్సాహంగా ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా ఈ వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా ఇసంపెల్లి అబ్రహం కొండా దంపతులు సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యం, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని, వారి జీవితం కాలంలో ఇలాంటి వివాహ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రార్థన చేసినారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ పాస్టర్ కనుకం కరుణాకర్, ఎన్ సిఆర్ఎఫ్ జాతీయ సలహా దారులు పాస్టర్.కాలేబు, రెవ. డాక్టర్.మంద కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు .స్టేట్ జెనరల్ సెక్రటరీ పాస్టర్ ఎలైజా స్టేట్ ఆర్గానేజర్ సెక్రటరీ పాస్టర్ నవీన్ కుమార్,జిల్లా ప్రెసిడెంట్ పాస్టర్ పుల్ల అనిల్ జిల్లా సెక్రటరీ పాస్టర్ పుల్ల మధు జిల్లా ట్రెజరర్ పాస్టర్ ఎర్ర ఏలీయా చిట్యాల మండలం ప్రెసిడెంట్. పాస్టర్ దానియేలు పాస్టర్ జన్ను ప్రభాకర్ పాస్టర్ జన్ను ప్రమోద్ బ్రదర్ కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**జూలూరుపాడు మే,29:** బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అ ధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత గురించి రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్, జిల్లా మరియు ప్రాథమిక వైద్య కేంద్రం స్థాయిలో పాటు చేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ వివరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా కేసుల నివారణ గురించి ఇంటింటిని సందర్శించి చివర కేసులను గుర్తించి, తగిన వైద్యం అందించి ఆరోగ్య కేంద్రానికి పంపించాలని కారులను ఆదేశించారు. రాబోయ వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.మున్సిపాలిటీ పరిధి లో కాలువలు పూడిక తీయించాలని మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లలో పారిశుద్ధ సిబ్బంది తో కాలువ ల లో గల బురద తీయించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.

.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ డెంగ్యూ మరణాలు జరగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి శిరీష, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రాధా మోహన్, డాక్టర్ రాకేష్ కుమార్, డాక్టర్ స్పందన, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ కోటలో రాష్ట్ర చిహ్నం కాకతీయ తోరణం మార్పుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో



**వరంగల్ అర్బన్ న్యూస్** వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలా వరంగల్ మధ్యకోట శిల్పాలలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం కాకతీయ తోరణం మార్పుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి సారయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్, కార్పొరేటర్ మరిపెల్లి రవి పల్లం పద్మ రవి భోగి సువర్ణ టిఆర్ఎస్ శ్రేణులు.

## ప్రజల సమస్యని తన సమస్యను భావించే ఎమ్మెల్యే జారే

**దమ్మపేట మే 29**



దమ్మపేట మండలం రాచూరు పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల ద్వారా వారి గ్రామ సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు అలాగే అదే గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న వారిని కలుసుకుని పరామర్శిస్తూ మెరుగైన వైద్యం కోసం తనను సంప్రదించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు కళ్యాణ మహోత్సవ రోజు సందర్భంగాథెరిస్సా అనాదాశ్రమం లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు





**వరంగల్ తూర్పు న్యూస్** కాశిబుగ్గ ఓ సిటీ మధర్ థెరిస్సా అనాదాశ్రమం లో గౌరవనీయులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మదాయ శాఖల మంత్రివర్యులు శ్రీమతి %ဓ% శ్రీ కొండా సురేఖ మురళీధర్ రావు గార్ల వివాహ వార్షికోత్సవ వేడుకలు :- గౌరవనీయులు తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవదాయ, ధర్మదాయ శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ - మురళీధర్ రావు మాజీ ఎం. ఎల్. సి. పుణ్య దంపతుల వివాహ వార్షికోత్సవ%శీ% సందర్భంగా వారు జీవిత కాలం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని వారి పై ప్రేమ, అభిమానం తో మానవ సేవే పరమావధి గా, ఏ దిక్కు లేని వాళ్లకు దేవుడే దిక్కు గనుక ఈరోజు పుణ్యకార్యం అనగా ఆ దైవ సమానమైన ఏ దిక్కు లేని అనాదా పిల్లలకు ఈరోజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ సోమ. లక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత వైభోగంగా జరిగాయి, ఈ సందర్భంగా స్థానిక కాశిబుగ్గ ఓ సీటీ లో గల మధర్ థెరిస్సా పిల్లల అనాధ ఆశ్రమం లో అనాధ పిల్లలందరి సమక్షంలో కేక్ కట్ చేసి, పిల్లలకు కేక్, స్వీట్స్,చాక్లెట్స్, పండ్లు పంచి పెట్టడం జరిగింది, ఈరోజు కార్యక్రమంలో 13 వ డివిజన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ బొట్ల నితిన్, వరంగల్ తూర్పు సోషల్ మీడియా డివిజన్ కో ఆర్డినేటర్స్ రాజశేఖర్ నేత, సంతోషిని, రాజేష్, వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు బొట్ల ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, అంకం రాజేష్ లతో పాటు మధర్ థెరిస్సా పిల్లల అనాధ ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందాలి

### జిల్లా కలెక్టర్, డాక్టర్ ప్రియాంక అల



**జూలూరుపాడు మే,29:** కొత్తగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద్ ఖని నందు గల బుక్స్ గోడౌన్ లో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రావలసిన అన్ని పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని, ఈరోజు నుంచి అన్ని మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామని తెలియజేశారు.మొత్తం నాలుగు లక్షల 1,46,280 పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని, అక్కడ నుండి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను మండల విద్యాధికారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి , జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజ శేఖర్, యస్. కె. సైదులు, మండల విద్యాధికారి జుంకీ లాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జ్ రవి ప్రతాప్ మరియు విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలపడాలంటే మహిళా పరపతి సంఘంలు ఎంతో ఉపయోగపడుతున్నాయని కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ అర్బన్ న్యూస్** భవాని మహిళా సంక్షేమ మండలి అధ్యక్షరాలు అవునూరి కోమల అధ్యక్షతన జరిగిన 4 వ వార్షికోత్సవానికి 40 వ డివిజన్ కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులను ఉద్దేశించి మాట్లాడినారు నేటి రోజులలో ఆర్థిక సమస్యలతో అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి ఇబ్బందులను తప్పించుకోవడానికి ఎటువంటి ఆస్తుల దస్తావేజులు లేకుండా బేషరతుగా పరపతి సంఘాలు అప్పులు ఇస్తున్నారని అటువంటి అప్పులు పొందిన సభ్యురాలు క్రమం తప్పకుండా ప్రతినెల షేర్స్ అప్పు రూపాయలు చెల్లించాలని ఆయన సభ్యులను కోరినారు ఇట్టి సమావేశంలో శాంభవి మహిళ సంక్షేమ మండలి అధ్యక్షులు మాడిశెట్టి కవిత. భవాని. మహిళా సంక్షేమ మండలి అధ్యక్షులు అవునూరి కోమల. ప్రధాన కార్యదర్శి దాసరి సరిత. కోశాధికారి అవునూరి సునీత. కటకం రాధిక. నర్ర సంధ్య. అంజలి.నాంపల్లి సునీత. తాళ్లపల్లి వాసవి. అన్నం రజిత.చెలుపూరి మంజుల. లు పాల్గొన్నారు.

## హన్మకొండ -ములుగు జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం...

**హనుమకొండ జిల్లా:**గూడెప్పాడు సమీపంలో అదుపుతప్పి బోల్తాపడిన ఆటో...మేడారం వెళుతు ఒడగా ఘటన...శంషాబాద్ కు చెందిన వ్యక్తులుగా గుర్తించిన పోలీసులు... మహిళా అక్కడికక్కడే మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు... క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం తరలింపు...

## గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్యాలయంలో అద్దె వాహనాల రగడ

**హనుమకొండ జిల్లా:** అధికారిక విధులు నిర్వహించటానికి నెలవారీ అద్దె వాహనాలు సొంత వాహనాలను కేటాయించుకుని బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు ఓన్ ప్లేట్ వాహనాలు వెంటనే తీసేసి టాక్స్ ప్లేట్ వాహనాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు వాహనాలకు ఏ ఒక్క పత్రం లేకున్నా వాహన బిల్లు కేటాయించలేమన్న బల్దియా అదికారుల వాహనాలకు వారే పూర్తి బాధ్యత వహిస్తూ చర్యలు తీసుకోవాలి ఉత్తర్వులు విడుదల చేసిన గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పోరేషన్

## నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ :** వరంగల్ లోని మట్టేవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఇస్లామీయ పాఠశాల, క్రిస్టియన్ కాలనీ ప్రభుత్వ పాఠశాల, గ్రైన్ మార్కెట్ పాఠశాల, యెనుమాముల మార్కెట్ వద్ద గల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల తదితర పాఠశాలలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించి అమ్మా



ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యఅంతకుముందు వరంగల్ శివనగర్ లోని తెలుగుతల్లి మహిళ సమాఖ్య ద్వారా నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కుట్టుతున్న దుస్తులను పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఈఓ వాసంతి ఉన్నారు.

# గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**కమలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎడ్ల మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు తాజా మాజీ సర్పంచ్ వెల్లంకి**



**రామన్నపేట మే 29**
మండలం వెల్లంకి గ్రామం శివాలయం ప్రాంగణంలో నివసిస్తున్న తీరం దాసు కమలమ్మ మరణించారు ఆమె దహన సంస్కారాల కోసం వెల్లంకి గ్రామ తాజా మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం వారి తండ్రి అయిన ఎడ్ల సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి నాయకులు వరికుప్పల భాస్కర్ మేకల నరేష్ తాటిపాముల లింగస్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర చిహ్నం తుది రూపుపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**గోదావరిఖని టౌన్ మే 29**
తెలంగాణ రాష్ట్ర చిహ్నం తుది రూపు పై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశానికి హాజరైన కళాకారుడు రుద్ర రాజేశం,మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మరియు రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు. పోరాటం, త్యాగాలను ప్రతిబింబించేలా రూపుదిద్దుకోనున్న తెలంగాణ రాష్ట్ర చిహ్నం.

## ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**గోదావరిఖని టౌన్ మే 29:-**
గురువారం రోజున మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేద ప్రజల పెన్నిధి,మన రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా రామగిరి మండల శ్రీపాద భవన్లో బర్డే కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ,పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడును. కావున ప్రజలు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరై సేవా కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా రామగిరి మండల బిసి సెల్ అధ్యక్షులు బండారి సదానందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మేడబోయిన రాములు మృతి సీపీఐకి తీరని లోటు

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**నివాళులర్పించిన సిపిఐ ఏఐటీయూసీ నాయకులు**

**చేర్యాల :** సీపీఐ పార్టీ ఆకునూరు గ్రామ శాఖ మాజీ కార్యదర్శి, సిపిఐ సీనియర్ నాయకుడు మేడబోయిన రాములు (58) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు బుధవారం ఆయన మృత దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏఐటీయూసీ అనుబంధం హమాలీ, భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణం కోసం ఇంతగానో కృషి చేశారని, గత 15 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడిగా, మేస్త్రి సంఘం మండల అధ్యక్షుడిగా, సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా రెండు సార్లు పని చేశారని గుర్తు చేశారు. ఒక నిబద్ధత గల కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా వ్యక్తిగత ప్రయోజనాల కన్నా పార్టీ ప్రయోజనాలే మిన్నగా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన ఏకైక వ్యక్తి రాములు అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతి కార్మిక వర్గానికి సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ మండల నాయకులు బోయిని రాజు, ఉడుత సత్యనారాయణ, బోయిని నర్సయ్య, అమరగొండ నర్సింహులు, బూర్గుల వీరయ్య, కోయినేని కనకయ్య, కడారి నర్సింహులు, కోయినేని యాదయ్య, సత్తని నర్సయ్య, బోయిని పోశెట్టి, బోయిని పర్శరాములు, అమరగొండ రాజయ్య, కడారి కిష్టయ్య, కడారి నర్సింహులు, కోయినేని శ్రీనివాస్, కడారి సాయిబాబా, మల్లయ్య, రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రతిష్టను దిగజారిస్తే సహించేది లేదు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**







**వరంగల్ జిల్లా :** పోలీస్ విభాగం కీర్తి ప్రతిష్టలను దిగజాచ్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి పలుఅంశాలపై అధికారులతో చర్చించడంతో పాటు, వచ్చే నెల 4వ తారీఖున ఏనమాముల మార్కెట్‌లో నిర్వహబడే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు సజావు నిర్వహించేందుకుగా తీసుకోవాల్సిన పోలీస్ బందోబస్తుతో పాటు ఎన్నికల కోడ్ ఉల్లంఘలకు పాల్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో ముచ్చటించడంతో పాటు, చేపట్టాల్సి ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు. అధే విధంగా జూన్ 9వ తేదిన నిర్వహించబడే గ్రూప్ పరీక్షలను సజావు నిర్వహించేందుకుగాను పోలీస్‌పరంగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగితెలుకున్నారు. వర్షకాలం సమీపిస్తున్న వేళ రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా స్థానిక పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు ఈ సమావేశంలో సూచించారు.

అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించే ప్రతి పోలీస్ అధికారి నీతినీజాయితీతో విధులు నిర్వహించాల్సి వుంటుందని. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ వారి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు విధులు నిర్వహించాలని, ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్లుగానే సాధరణ ప్రజలకు సరైన న్యాయం అందించడం ద్వారా పోలీసు వ్యవస్థకు సమాజంలో పేరు ప్రతిష్టలు, గౌరవం పెరుగుతాయని, అలాగే నకిలీ విత్తనాల నియంత్రణకై పోలీసులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని. రైతుల ముఖాల్లో సంతోషాన్ని చూసేందుకైనా నకిలీ విత్తనాలను అరికట్టడం పోలీస్ అధికారులు మరింత శ్రమించాల్సిన అవసరం వుందని. శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వున్న ప్రజలు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, మీ ఫిర్యాదుపై సరైయిన న్యాయం జరగని పక్షంలో మాత్రమే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయాలని, ముఖ్యంగా పోలీస్ కమిషనర్ ఎద్కైనా ఫిర్యాదు చేయాలనుకునేవారు ఫిర్యాదుదారులు 8712685070 వాట్సప్ నంబర్‌కు మీ ఫిర్యాదులను పోస్ట్ చేయడం ద్వారా ఫిర్యాదులపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

సమావేశ అనంతరం పార్లమెంట్, ఉప ఎమ్మెల్సీ ఎన్నికలను సజావు నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు అబ్దుల్‌బారీ, రవీందర్, ఏఎస్పీ అంకిత్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్,సురేష్‌కుమార్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత



**శేరిలింగంపల్లి** శేరిలింగంపల్లి హఫీజ్ పెట్ డివిజన్ లో ఈ నెల 26న భారీ వర్షాల కారణంగా మృతి చెందిన బాధిత కుటుంబాలకు చెరో రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియాను శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు అందజేశారు. ఈ మేరకు బుధవారం శేరిలింగంపల్లి మండల ఆర్.ఐ శ్రీనివాస్ లు మృతుల కుటుంబీకులకు చెక్ లను పంపిణి చేశారు. మొత్తం రెండు కుటుంబాలకు ఈ చెక్కులను ఆయన అందించారు. నసీరుద్దీన్, ఆషియా బేగం కుటుంబాలకు చెరో రూ.4లక్షల చొప్పున చెక్కులను అందజేసినట్లు ఆర్ఐ.శ్రీనివాస్ తెలిపారు.

# చాకరి మెట్ల దేవాలయంలో మహారుద్ర యాగం

**- జగద్గురు పీఠాధిపతి మాధవ నంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో**




**శివంపేట** శివ్వంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల గ్రామ పరిధిలోని చాకరిమెట్ల అరణ్యంలో కొలువైన శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి వారు ఆదేశానుసారము ఆంజనేయ శర్మ పంతులు ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం రుద్రాభిషేకం, లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు అర్చనలు హెూమం కార్యక్రమ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముధిరాజ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి,మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్, శివ్వంపేట్ మండలం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నర్సాపూర్



మండలం అధ్యక్షులు మల్లేష్ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ ,రుస్తుంపెట్ ఎంపిటిసి అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంఘసేవ గ్రహీత గంగాధర్,నర్సాపూర్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,మోహన్ దాస్,యుత్ కాంగ్రెస్ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనులు నాణ్యతతో ఉండేలా చూడాలి

**- పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివేల చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**






**జహీరాబాద్**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వ చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జహీరాబాద్ మండల పరిధిలోని హొగ్గెలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పస్తా పూర్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో విద్యార్థులు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని, తమ పిల్లలందరినీ ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా, ప్రభుత్వ పాఠశాలలో చదివించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వ్యక్తులే ఉపాధ్యాయులుగా ఉన్నారన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల లోపు తమ పిల్లలను చదివించడం వల్ల ఆర్థిక భారం తప్పుతుందని తల్లిదండ్రులకు సూచించారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా చేపట్టిన మరమత్తు పనులు పాఠశాల ప్రారంభానికి పూర్తయ్యేలా చూడాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు కావలసిన అన్ని సౌకర్యాలను , మౌలిక వస్తువులను ప్రభుత్వం కల్పించిందన్నారు. పాఠశాలల ఆవరణలో పచ్చదనం , పరిశుభ్రత పాటించాలని సూచించారు.జహీరాబాద్, ఝరాసంఘంలో మెప్మా డిఆర్డిఏ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా శక్తి కుట్టు కేంద్రం, స్ఫూర్తి మండల మహిళా సమాఖ్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల దుస్తులు మంచి నాణ్యతతో కుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజు, తహసీల్దార్ రవీందర్, పిఆర్ ఏఈ కోటేశ్వరరావు, ఏంఈఓ బస్వరాజ్, ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి

**- భూ సేకరణ పై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**జహీరాబాద్**
నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ భూసేకరణ పై అధికారులతో సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమ్జ్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వం విడుదల చేసిన రూ.54 కోట్ల రూపాయలను రైతులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. భూ సేకరణపై కోర్టులో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. భూ సేకరణ విషయంలో ఉన్న కోర్టు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డిఓ రాజు, జోనల్ అధికారి అనురాధ, డిటి రాచయ్య, ఆర్ ఐ దావూద్, జనార్ధన్ , సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం నియోజకవర్గ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు కోరుకంటి చందర్ కు లేదు

### కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని టౌన్ మే 29**
గోదావరి నది దగ్గరికి వచ్చి ప్రజలు మురుగు నీళ్లు కాలుష్య నీరు తాగుతున్నారు. ప్రజా ప్రతినిధులు కనులు తెరవాలి అని మంగళవారం రోజున మాజీ శాసనసభ్యులు మీడియాతో మాట్లాడడం జరిగింది. అసలు రామగుండం నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. పది సంవత్సరాలు మీరు ప్రభుత్వంలో ఉన్నావ్. అందులో మీరు ఐదు సంవత్సరాల శాసనసభ్యునిగా ఉండి ఏనాడూ ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపను పోలేదు. నువ్వు కేవలం ధనర్జనే ధ్యేయంగా పని చేయడం జరిగిందని ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ స్థానిక శాసనసభ్యులు పెద్దలు రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో అనేక సార్లు ఎస్ టి పి లు కట్టాలని రాస్తా రోకోలు, ధర్నాలు చేయడం జరిగింది. అప్పుడు మీరు మీ ప్రభుత్వం ఏం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకే మా నాయకుడు స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సింగరేణి సీఎం డి మరియు డైరెక్టర్లను కూర్చోబెట్టి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తో మాట్లాడించి రామగుండం ప్రాంత ప్రజలకు మంచినీరు తాగించాలని అధికారులతో మాట్లాడించి రాపిడి గ్రావిటీ ఫోర్స్ 20 ఎమ్మెల్ డి ఒకటి 15 ఎం ఎల్ డి ఒకటి దాదాపుగా 20 కోట్లతో పనులను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అది మా నాయకుల ఘనత.మీరు ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఎస్టిపి కట్టని నువ్వు ఈ ప్రాంత ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు. ఈరోజున అమృత్ స్కీం కింద దాదాపు 250 కోట్లకు ఆమోదం చేసుకొని నాలుగు ఎస్టీపీలను కట్టడానికి టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగింది. మీరు 5 సంవత్సర కాలంలో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అనేక ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ఒక ఎస్ టి పి కూడా కట్టని నువ్వు ప్రజలు గమనించాలి అని మాట్లాడుతున్నావ్. నీకు తోచి మాట్లాడుతున్నావా, లేక మతిభ్రమించి మాట్లాడుతున్నావా రానున్న ఒక సంవత్సరకాలంలో ఈ ప్రాంతం రూపు రేఖలు మార్చి అభివృద్ధి పథంలో నడిపించడానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట మే 29**
రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భక్తుల నవీన్ కుమారుని డోల హరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించాడు అదే గ్రామానికి చెందిన భక్తుల వెంకన్న కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించాడు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి మల్లారెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాజీ గంగుల వెంకట రాజిరెడ్డి గుత్తా నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ పున్న జగన్మోహన్ మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి మందడి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్ వనం చిట్టి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలానా పై ఉన్న శ్రద్ధ పోలీసులకు ట్రాఫిక్ నియంత్రణపై లేదు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**గోదావరిఖని టౌన్ మే 29**
రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు సందుల్లో నిలబడి ఇంట్లో నుండి బయటకు వెళ్లే పౌరులను టు వీలర్ వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్ పేరిట,హెల్మెట్ పేరిట వేధిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆరోపించారు. నిరంతరం రద్దీగా ఉండే గోదావరిఖని ప్రాంతంలో ప్రజలు ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేక ఇబ్బందులు పడతూ ఉంటే దాని నియంత్రించే పనిని వదిలిపెట్టి ట్రాఫిక్ చలానాలు విధించడం, విధించిన ట్రాఫిక్ చలానాలను వసూలు చేయడమే పరమావదిగా ట్రాఫిక్ పోలీసులు పని చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కొత్త కూరగాయల మార్కెట్లో, లక్ష్మీ నగర్ చౌరస్తా, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పూర్తిగా రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సామాన్య ప్రజలపై విరుచుకుపడుతున్న ట్రాఫిక్ పోలీసుల ఆగడాల పైన ఉన్నత అధికారులు దృష్టి సారించాలని, ప్రజలను వీరి భారి నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు చలానాలే కాదు ట్రాఫిక్ ని కూడా నియంత్రిస్తూ రోడ్లపై వాహనాలు నిలిపి రోడ్లపై వ్యాపారాలు చేస్తున్న వారిని నియంత్రించాలని పేర్కొన్నారు.

# గోదావరిఖని వన్ టౌన్ లో మిస్సింగ్ కేసు నమోదు



**గోదావరిఖని టౌన్ మే 29**
గోదావరిఖని తిలక్ నగర్ చెందిన అబ్దుల్ రవూఫ్ వయస్సు 30 సంవత్సరాలు నిన్న అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో ఇంటిలో నుండి తన మోటార్ సైకిల్ పై బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్ళిపోయాడని రావుఫ్ తండ్రి మోహినుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు ఆచూకి తెలిసిన వారు 8712656516 ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్ 90 100 7255 టి శ్రీనివాస్ ఎస్సై గోదావరిఖని వన్ టౌన్ కు తెలిపాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పాలకుర్తి మండల ఎంపిపి గా గంగదారి రమేష్, ఆమోదించిన ఎంపీడీవో , ఎంపీపీగా ప్రమాణ స్వీకారం



**గోదావరిఖని టౌన్ మే 29**
గడచిన గత కొన్ని రోజుల క్రింద మెజారిటీ ఎంపీటీసీల అభిప్రాయం మేరకు ప్రస్తుత మాజీ ఎంపీపీ అనసూర్య పై అవిశ్వాసం పెట్టాలని గతంలో ఆర్డీఓ కి తీర్మాన పత్రం అందజేసిన సందర్భంలో బుధవారం రోజున పాలకుర్తి మండల ఎంపీడీఓ సమక్షంలో మెజారిటీ సభ్యులు (ఎంపీటీసీలు ) మా మద్దతు శ్రీ గంగదారి రమేష్ కే అని తెలపడంతో ఆర్డీఓ మాట్లాడుతూ గతంలో పెట్టిన అవిశ్వాసం లో భాగంగా మెజారిటీ సభ్యులు గంగదారి రమేష్ కే మద్దతు తెలియజేయడంతో మాజీ ఎంపీపీ అనసూర్య అవిశ్వాసం లో వీగిపోయారని మెజారిటీ సభ్యుల మద్దతుతో నూతన పాలకుర్తి మండల ఎంపీపీ గా గంగదారి రమేష్ నెగ్గారని ప్రకటించారు. అనంతరం ఎంపీపీ గంగాధర్ రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి, ఎంపిటిసి లకు, సర్పం చులకు, నాయకులకు ప్రత్యేక అభినందనలు, అనంతరం ఎంపిటిసిలు,మాజీ ఎంపీపీ ఉరుమెట్ల రాజలింగం , తక్కలపల్లి తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ తాజా ఎంపీపీ గంగదారి రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ ఉద్యమంలో రామన్నపేట బిజెపి నాయకుల పాత్ర

**యాదాసు లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమకారుడు ఏబీవీపీ మాజీ బాగ్ ప్రముకు**
**ఏలూరు రవి బిజెపి నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు**
**ఏలూరు కుమారస్వామి బిజెపి టౌన్ సెక్రటరీ తెలంగాణ ఉద్యమకారుడు**
**నకరికంటి మొగులయ్య అడ్వకేట్ జేఏసీ బిజెపి నాయకులు**
**చిందం లింగయ్య తెలంగాణ ఉద్యమకారులు బిజెపి నాయకులు**





**రామన్నపేట మే 29:-**
రామన్నపేట మండలం నుంచి 2009 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాటుకు ముందు నుంచి బిజెపి ఏబీవీపీ నాయకుల పాత్ర రామన్నపేట మండలంలో చాలా గొప్పది నాడు కెసిఆర్ ఇచ్చిన ప్రతి పిలుపుకి జేఏసీ నాయకులుగా ఉంటూ రామన్నపేట మండలంలో కీలక పాత్ర పోషించారు ముఖ్యంగా ఏలూరి రవి కుమారస్వామి వృత్తిపరంగా వారు టైలరింగ్ చేసేది విద్యార్థి నాయకునిగా యాదాసు లక్ష్మణ్ తమ పిల్లలకు తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తే అని చిందం లింగయ్య నకరికంటి మొగులయ్య కీలకపాత్ర పోషించినారు ఏలూరు కుమారస్వామి ఏలూరు రవి యాదాసు లక్ష్మణ్ తమ ప్రాణాలను లెక్కచేయకుండా రామన్నపేట మండల కేంద్రంలో కల బిఎస్ఎన్ఎల్ టవర్ చివరి వరకు ఎక్కి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు వంటావార్పు కార్యక్రమంలో రైలు రోకో కార్యక్రమంలో సకలజనుల సమ్మె కార్యక్రమంలో ముందుండి నడిపించినారు ఏలూరి కుమారస్వామి జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ఉద్యమాన్ని ముందుకు నడిపినారు రవి తన వృత్తి అయిన టైలరింగ్ మాని 45 రోజులు టెంటుకింద దీక్ష చేసి డప్పు కొడుతూ పాటలు పాడుతూ ఉద్యమకారులను ఉత్సాహంగా ముందుకు నడిపినాడు సమ్మెలో భాగంగా నాడు కళాశాలలో ఆంధ్ర ఉద్యోగులు పాఠాలు చెప్తున్నారు అంటే ప్రాణాలకు తెగించి లక్ష్మణ్ కుమార్ స్వామి రవి వారిని ఎదిరించారు ఆంధ్ర కరెంటు ఉద్యోగులు తెలంగాణ కరెంటు ఉద్యోగస్తులను అవహేళన చేస్తేకార్యక్రమంలో భాగంగా చిందం లింగయ్య వారిపై చిందులు వేసి జైలుకు సైతం వెళ్లి వచ్చినాడు వీరందరి కోసం అడ్వకేట్ జేఏసీగా నకిర కంటి మొగులయ్య తన వంతుగా ఉద్యమాన్ని నడిపించాడు ఏది ఏమైనా రామన్నపేట మండలం పరిసర గ్రామాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన జేఏసీ నాయకులు బిజెపి ఏబీవీపీ పాత్ర చాలా గొప్పది వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారులు కోరుకోవడం కోసమేరుపు.

# రైతులకు అందుబాటులో జిలుగు విత్తనాలు

### చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి



**నర్సంపేట నియోజక వర్గం మే 29**
రైతులకు అందుబాటులో జిలుగ విత్తనాలు ఉన్నాయని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి తేలిపారు. చెన్నారావుపేట మండలం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఖరీఫ్ పంటల కాలానికి సరిపడా జిగులు విత్తనాలు సొసైటిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందుకు గాను జిలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టా పాస్ బుక్ ,ఆధార్ కార్డు ,జీరాక్స్ కాపిలను తీసుకోని సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మండలంలోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తాం



జూన్ 2న జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నాం అని ఆర్జీవన్ ఏరియా అధికార ప్రతినిధి తెలిపారు. మే31 వ రోజు సాయంత్రం మహిళలకు ఆటల పోటీలు జియం కాలని గ్రౌండ్ నందు జూన్ 01 సాయంత్రం 5.30 గంటలకు దీపాలంకరణతో కూడిన రంగవళ్ళులు, ముగ్గుల పోటీలు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు కంపెనీ క్వార్టర్స్కు గృహశోభ పోటీలు "నిర్వహించబడునని తెలిపారు. జూన్ 2న సాయంత్రం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బహుమతుల ప్రధానోత్సవం ఉత్తమ ఉద్యోగులకు సన్మానం ప్రముఖ కళాకారులచే ధూం.. ధాం.. తెలంగాణ కల్చరల్ షో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, కో-ఆర్డినేటర్లు మేడి తిరుపతి నగునూరి రవి కుమార్ డ్యాన్స్ మాస్టర్స్ సందీప్,విజయ్ దేవా తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెండు ఏరియాల్లో రెండు గంటలు కరెంట్ నిలిపివేత

**గోదావరిఖని టౌన్ మే 29**
గురువారం రోజున ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు రామ్ మందిర్ సబ్ స్టేషన్ పరిధిలోని"ఖని" శివాజీ నగర్, వెజ్ టేబుల్ మార్కెట్ ఏరియాలలో 11 కె వి లైన్లో మరమ్మతుల కారణంగా విధ్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ ఈస్ట్ అడిషనల్ ఎఈ కె.సంపత్ తెలిపారు.ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన వన్ టౌన్ పోలీసులు



**గోదావరిఖని టౌన్ మే 29**
రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై బుధవారం సాయంత్రం గోదావరిఖని తిలక్ నగర్ చౌరస్తాలో వన్ టౌన్ ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పోరేటర్ పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ కి ఎలాంటి లింకులు వచ్చిన, కాల్ చేసి ఓటిపిలు చెప్పమని అడిగిన ఎవరికి చెప్పవద్దని తెలిపారు. మీ అకౌంట్లో నుండి డబ్బులు మాయమవుతే వెంటనే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అన్నారు.

# రిజర్వేషన్ ఏదైనా పట్టు నిలుపుకుంటామంటున్న పార్టీలు???




**రామన్నపేట మే 29** రామన్నపేట మండలం ఆ గ్రామంలో రిజర్వేషన్ ఏదైనా పట్టు నేర్పుకుంటాం అంటున్న పార్టీలు ఏది ఏమైనా గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి గ్రామంలో పట్టు నిలుపుకున్నారట గ్రామంలో ఉన్న ఆ పార్టీ కార్యకర్తలు మెజార్టీ లక్ష్యంగా పనిచేశారట గతంలో ఆ గ్రామానికి మూడు పర్యాయాలు ప్రథమ పౌరునిగా ఉన్న అనుభవం ఉందట గత ఎన్నికల్లో రెండో స్థానం వచ్చిందని తిరిగి పూర్వ వైభవం సాధిస్తామని ఆ పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారుఅభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన ఆ పార్టీ నాయకులు గ్రామాన్ని ఆ నాయకుని సహకారంతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారట మండల నాయకులు ఆ పార్టీకి సహకరించడం లేదని ఆ పార్టీ ఆ గ్రామంలో పట్టు కోల్పోయిందని అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి డీలపడ్డదని ఆ పార్టీ నాయకుల మధ్య మండల నాయకులు మధ్య సైఖ్యత లేదని ఉన్న కొంతమంది ఉద్యమ నాయకులు ఏది ఏమైనా పార్టీ జెండా ఎగరవేయాలని ఎదురుచూపులు చూస్తున్నారట అని ఆ పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారుగత 40 సంవత్సరాల నుంచి పార్టీని ప్రతిష్టంగా ఓటు బ్యాంకు కాపాడిన నాయకులు ఆ పార్టీలో ఉన్నారట ఆ రెండు సామాజిక వర్గాలు ఆ పార్టీకి అండదండగా ఉన్నాయట మరోసారి రిజర్వేషన్ ఏదైనా తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారట గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి అఖండమైన మెజార్టీ ఇచ్చారట?? అంతర్గత విభేదాలు ఒక్కోసారి ఆ పార్టీ నాయకుల కొంపముంచు తాయని అని ప్రజలు గుసగుసలాడుతున్నారుఏది ఏమైనా ఎన్నికలు ఎలా ఉన్నా ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత అంతా కలిసికట్టుగా ఉంటామని ఆ పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారు ఏది ఏమైనా తమ పట్టు నిలుపుకోవాలని ఎవరికి వారే లెక్కలు వేసుకోవడం కొసమెరుపు అని ప్రజలు గుసగుసలాడుతున్నారు

# రైతు రుణమాఫీ తరువాయి , కిషన్ రెడ్డి, కేటీఆర్ లు, ప్రభుత్వానికి క్షమాపణలకు సిద్ధం ఉండాలి

### మొహమ్మద్ జమీరుద్దీన్ టీపీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

**రామన్నపేట మే 29** ఆగస్ట్ 15 నాటికి రైతుల రుణమాపికి రాష్ట ముఖ్యమంత్రి కసరత్తు చేస్తున్నారనిఎన్నికల కోడ్ ఉందని తెలిసి కూడా పదే, పదే రుణమాఫీ గురించి , ధాన్యం కొనుగులు గురించి రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమాజసం అన్నారు
కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి , రైతు వ్యతిరేఖ పార్టీలు ఒక్కటై బీజేపీ, %దీ=హా%, పార్టీలు రైతుల అలిగం కోసం నటిస్తున్నారాని మొహమ్మద్ జమీరుద్దీన్ఎద్దవ చేశారు
కేటీఆర్ మాట్లాడుతూ ఉంటే సిగ్గు అనిపిస్తుంది పది ఏళ్ల కాలంలో ప్రశ్నించే గొంతుల మెద కత్తి పెట్టి ప్రభుత్వాన్ని నడిపారుఅని కేటీఆర్ కు ఇవ్వాళ ప్రజలు గుర్తుకు వచ్చారు అని ధ్యజంమెత్తారు రైతుల పండించిన పంటను అడ్డగోలు కొనుగోలు తో రక్తం తాగిన బిఆర్ఎస్



నాయకులు ఇవ్వాళ రైతుల గురించి మాట్లాడితే రైతులు ఉరికించి కొడుతారని అన్నారు ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట ముఖ్యమంత్రి అలోచన తో పౌర సరపరాలా మంత్రి పర్యవేక్షణ లో కొనుగోలు పారదర్శంగా అవినీతి కి అవకాశం లేకుండా జరిగింది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి గురించి ఏనాడు అయినా బిజెపి ఎందుకు స్పందించదు కేంద్రమంత్రులు వచ్చి కితాబు ఇచ్చారని ఎద్దవా చేశారుమేడిగడ్డ అవినీతి లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల ప్రమేయం ఉంది అన్నారు.ప్రభుత్వం శిద్దశుద్ధి తో ముదుకు వెళ్తుందని అన్నారు ప్రజా అభివృద్ధి కి అటంకిగా మారాయాయని అన్నారు రైతు రుణ చేశాక కేటీఆర్, కిషన్ రెడ్డి క్షమాపణలకు సిద్దంగా ఉండాలి అని అన్నారు.రైతుల కోసం ప్రభుత్యా ఆలోచన అన్నారు రైతును రాజును చేసింది కాంగ్రెస్ మాత్రమే అన్నారు పట్టాభద్రుల ఎన్నికల్లో బిజెపి , బిఆర్ఎస్, కి ఓటు అడిగే నైతికత లేదు అన్నారునిరుద్యోగుల ఉసురు తో %దీ=హా% పార్టీ ఆగమైంది అన్నారుత్వరలో తెలంగాణ లో రైతు రాజ్యంకు పునాది పడుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ పది ఏళ్లు అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది




మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో యూఎస్‌ఏలో అడుగుపెట్టింది. అయితే ప్రత్యర్థితో కంటే జట్టు కూర్పుతోనే భారత్ ఎక్కువగా పోరాడాల్సిన పరిస్థితి తలెత్తింది. గాయాల నుంచి కోలుకుని రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య తిరిగి రావడంతో జట్టు బలోపేతంగా మారడంతో పాటు గందరగోళంగా ఏర్పడింది. అంతేగాక ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో కొందరు ఫామ్‌లేమితో ఉన్నారు. అలాగే రెండు నెలలు పాటు ఆటగాళ్లు అవిరామంగా క్రికెట్ ఆడారు. మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది. కానీ టీమిండియాలో ఆడే స్థానాల్లో ఫ్రాంచైజీల తరఫున మన ఆటగాళ్లు ఆడలేదు. వన్‌డౌన్‌లో వచ్చే విరాట్ కోహ్లి ఆర్సీబీ తరఫున ఓపెనర్‌గా వచ్చాడు. మిడిలార్డర్‌లో ఆడాల్సిన సంజు శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇక సీఎస్కే తరఫున శివమ్ దూబె నాలుగో స్థానంలో ఆడాడు. కానీ భారత జట్టులో వాళ్లు ఆడే స్థానాలు భిన్నంగా ఉన్నాయి. మరోవైపు దూబె, సూర్యకుమార్ యాదవ్, యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్య ఫామ్‌లో లేకపోవడం టీమిండియాను తీవ్రంగా కలవరపెడుతోంది. అయితే ఫామ్ లేకపోయినప్పటికీ ఈ ఆటగాళ్లకు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల వరకు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. భారత్ గ్రూప్ దశ నుంచి సూపర్-8కు అర్హత సాధించడం కష్టతరమేమి కాదు. దీంతో గ్రూప్ స్టేజ్‌లోనే జట్టు కూర్పును సిద్ధం చేసుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్‌లను కొన్ని మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం చేయాలని ప్లాన్ చేస్తోంది. తుదిజట్టులో సెలక్ట్ అయ్యే మిగిలిన ఆటగాళ్లు అట్టర్ ఫ్లాప్ అయితే సూపర్-8లో ఈ నలుగురికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. కాగా, గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

భారత తుది జట్టు (అంచనా):
రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:
రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

## టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుంది

### ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్

మరో నాలుగు రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. జూన్ 2న మొదలయ్యే ఈ టోర్నీకి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మహా సమరంలో మునుపెన్నడూ లేని విధంగా ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. వీటన్నింటినీ అయిదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ స్టేజ్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8కు క్వాలిఫై అయిన ఎనిమిది జట్లను మళ్లీ రెండు గ్రూప్‌లుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు జూన్ 29న బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ మెగాటోర్నీలో డిఫెండిగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, ఆతిథ్య జట్టు వెస్టిండీస్, ఆస్ట్రేలియా, భారత్ ఫేవరేటుగా బరిలోకి దిగుతున్నాయి. అయితే టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్ అన్నాడు. భారత జట్టు బలోపేతంగా ఉందని, ఆటగాళ్లు గాయపడినా గెలుస్తుందని పేర్కొన్నాడు. "టోర్నీ అంతటా గాయాలతో బాధపడినా టీమిండియానే విజేతగా నిలుస్తుంది. దానిలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం భారత్ బలం, లోతుగా అద్భుతంగా ఉంది. అంతలా నాణ్యమైన ప్లేయర్లు ఉండటంతో భారత జట్టులో చోటు సంపాదించని వాళ్ల గురించి మాట్లాడుతున్నాం" అని ఇయాన్ మోర్గాన్ తెలిపాడు. కాగా, టీమిండియా గ్రూప్-ఏలో ఉంది.

# కోహ్లి తన స్థాయిని తగ్గించుకోవాలి

### అంబటి రాయుడు






స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై టీమిండియా మాజీ ప్లేయర్ అంబటి రాయుడు తీవ్ర వ్యాఖ్యలను చేస్తూనే ఉన్నాడు. తాజాగా కోహ్లి గురించి మరోసారి విశ్లేషిస్తూ రాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. అయితే దీనిపై లైవ్‌లోనే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్, స్పోర్ట్స్ యాంకర్ మయంతి లాంగర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఐపీఎల్-2024లో ఆర్సీబీ-సీఎస్కే ఆఖరి లీగ్ మ్యాచ్ ముగిసిన అనంతరం రాయడు రచ్చ లేపుతున్నాడు. ప్లేఆఫ్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో సీఎస్కేను మట్టికరిపించి బెంగళూరు తదుపరి దశకు దూసుకెళ్లింది. అప్పటి నుంచి చెన్నై మాజీ ప్లేయర్ అంబటి రాయుడు ఆర్సీబీ, కోహ్లిని లక్ష్యంగా చేసుకుంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నాడు. కోహ్లిని విమర్శించడం, ఆర్సీబీ ఓడిపోతే రాయుడు సంబరాలు చేసుకోవడం గమనార్హం. దీంతో రాయుడు పట్ల నెట్టింట వ్యతిరేకత వస్తుంది. అయితే తాజాగా రాయుడు మరోసారి కోహ్లి గురించి ప్రస్తావించాడు. కోహ్లి తన ఆట స్థాయిని తగ్గించుకోవాలని, అప్పుడే ఆర్సీబీలో యువ క్రికెటర్లు ఒత్తిడి లేకుండా ఆడతారని అభిప్రాయపడ్డాడు. "విరాట్ కోహ్లి అత్యున్న ప్రమాణాలు నెలకొల్పాడు. అయితే తన జట్టులో ఉన్న యువ ఆటగాళ్లకు ఇది కష్టంగా మారుతుంది. ఆ స్థాయిలో ప్రదర్శన వాళ్లు అందుకోలేకపోతున్నారు. ఆ ప్రమాణాలతో కోహ్లి తనలా జట్టు ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాడు" అని రాయుడు అన్నాడు.దానికి కెవిన్ పీటర్సన్ బదులిస్తూ.. అదేమి ప్రతికూలంగా మారదని, యువకులకే మేలే జరుగుతుందని అన్నాడు. రాయుడు స్పందిస్తూ కోహ్లిలా ఎవరూ ఉండలేరని, కానీ కోహ్లిలా అవ్వడానికి ట్రై చేస్తూ భారాన్ని ఎదుర్కొంటారని పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలతో మయంతి లాంగర్ కూడా ఏకీభవించలేదు. ఆర్సీబీలో యువ ఆటగాడు రజత్ పటిదార్ సత్తాచాటుతున్నాడని తెలిపారు. దానికి అంబటి రాయుడు రియాక్ట్ అయ్యాడు. "రజత్ పటిదార్.. రజత్ పటిదార్ మాత్రమే అవ్వగలడు. కోహ్లి కాలేడు. ఆర్సీబీ మేనేజ్మెంట్ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. జట్టులో 11 మంది కోహ్లిలు ఉండలేరు. ఓ కోహ్లి, మిగిలిన పది మంది ఆటగాళ్లు ఉంటారు. వాళ్లకంటూ ఓ ప్రత్యేకత ఉంటుంది. బలాలు,బలహీనతలు ఉంటాయి. ఉన్న వనరులను చక్కగా ఉపయోగించుకునేలా ఆర్సీబీ ప్రయత్నించాలి" "తొలి సీజన్‌లోనే జట్టును గెలిపిస్తారని ఆశించకూడదు. కాస్త సమయం ఇవ్వాలి. మ్యాచ్ విన్నర్‌గా వాళ్లు ఎదిగేలా చూడాలి. ఇక యువకులను ప్రోత్సహించడం, విడిచిపెట్టడం వంటి విషయాల కోసం విరాట్ కోహ్లి తన ప్రమాణాలను తగ్గించుకోవాలి" అని రాయుడు అన్నాడు.

## కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్న కావ్య మారన్

టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తుదిమెట్టుపై బోల్తా పడింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలై కప్‌ను చేజార్చుకుంది. కనీస పోటీ ఇవ్వకుండానే ప్రత్యర్థికి దాసోహమైంది. అయితే టైటిల్ పోరు మినహా మిగిలిన ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ చేసిన పోరాటం అద్వితీయం. క్రికెట్ ప్రపంచం ఉలిక్కిపడేలా, ప్రత్యర్థులు సలామ్ కొట్టేలా విధ్వంసం నెలకొల్పారు. రికార్డులను బ్రేక్ చేస్తూ చరిత్రను తిరగరాస్తూ పోరాడారు. అయితే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఎన్నో సానుకూలాంశాలతో పాటు ప్రతికూలాంశాలు ఉన్నాయి. గత సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ పేలవ ప్రదర్శన చేసింది. 2023లో పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. ఆ తర్వాత కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి ఈ ఏడాది రన్నరప్‌గా నిలిచింది. అయితే విజేతగా నిలవడానికి జట్టును మరింత సానబెట్టేలా ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ భావిస్తుంది. ఫైనల్ ఓటమి బాధతో ఫ్రాంచైజీ కోఓనర్ కావ్య మారన్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్నారు. జట్టుకు భారంగా ఉన్న ఆటగాళ్లను వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమైన అబ్దుద్ సమద్‌పైనే తొలి వేటు పడనున్నట్లు తెలుస్తుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఆర్సీబీ మ్యాచ్ మినహా ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. కీలక మ్యాచ్‌ల్లో తడబడ్డాడు. క్వాలిఫయిర్-1లో 16 పరుగులు, క్వాలిఫయిర్-2లో డకౌట్, ఫైనల్‌లో కేవలం నాలుగు పరుగులే చేశాడు. తుది జట్టు కూర్పులో ఇమడని ఆటగాళ్లను కూడా వదిలిపెట్టాలని ఫ్రాంచైజీ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ట్రావిస్ హెడ్ ఓపెనర్లుగా ఉండటంతో ఎక్కువగా అవకాశాలు దక్కని మయాంక్ అగర్వాల్‌కు సన్‌రైజర్స్ గుడ్‌బై చెప్పనుంది. అలాగే విదేశీ స్టార్ ప్లేయర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్ ఫిలిప్స్, మార్కో జేన్సన్, యువ క్రికెటర్లు అన్మోల్ ప్రీత్ సింగ్, సన్వీర్ సింగ్, ఉమ్రాన్ మాలిక్‌ను విడిలిపెట్టనున్నట్లు తెలుస్తోంది.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

### తగ్గినట్లే తగ్గి మరోమారు పరుగులు



**హైదరాబాద్,మే28:** బంగారం కొనుగోలు దారులకు షాకింగ్ న్యూస్. గత వారం రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా రెండోరోజు బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం (మే 28) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.200 పెరగ్గా.. 24 క్యారెట్లపై రూ.220 పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,850గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,930 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,930గా నమోదైంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,000గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,080గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళలలో 22 క్యారెట్ల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. మరోవైపు నేడు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో వెండిపై ఏకంగా రూ.3,500 పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.96,500గా ఉంది. మంగళవారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,500 కాగా.. ముంబైలో రూ.96,500గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.1,01,000లుగా నమోదవగా.. అత్యల్పంగా బెంగళూరులో రూ.93,250గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.1,01,000లుగా నమోదైంది.

# పీఎఫ్ విత్ డ్రాయల్స్ కోసం ఈపీఎఫ్ఓ కొత్త రూల్.. అదేమిటంటే..?!







ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తన సబ్ స్క్రైబర్ల కోసం కీలక నిర్ణయం తీసుకున్నది. పీఎఫ్ విత్ డ్రాయల్స్ కోసం అనుసరించాల్సిన నిబంధనలు మార్చేసింది. తాజాగా మార్చిన నిబంధనల వల్ల పీఎఫ్ లబ్ధిదారులకు మరింత లబ్ధి చేకూరుతుంది. తాజాగా మార్చిన నిబంధనల వల్ల ఈపీఎఫ్ఓ సబ్‌స్క్రైబర్లకు కలిగే ప్రయోజనం ఏమిటో తెలుసుకుందాం..ఈపీఎఫ్ఓ సబ్ స్క్రైబర్లు మరణించినప్పుడు వారి ఖాతా నుంచి డబ్బులు విత్ డ్రా చేయడానికి ఆధార్ తప్పనిసరి. కొన్ని సందర్భాల్లో ఆధార్ లేకపోవడంతోపాటు తప్పులు దొర్లుతున్నాయి. దీనివల్ల ఈపీఎఫ్ ఖాతా నుంచి డబ్బు విత్ డ్రా చేయడం కష్టతరంగా మారింది. సకాలంలో డబ్బు అందక సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకునే వారు.
దీంతో తమ సబ్‌స్క్రైబర్లు మరణిస్తే ఆధార్ కార్డు సమర్పించాల్సిన అవసరం లేకుండా సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యులు పీఎఫ్ విత్ డ్రా చేసుకునే సౌకర్యం ఈపీఎఫ్ఓ తీసుకొచ్చింది. మరణించిన ఉద్యోగి పని చేస్తున్న సంస్థలో హెచ్ఆర్ విభాగం.. తమ ఉద్యోగి మరణించారని నిర్ధారిస్తూ ఈపీఎఫ్ఓ వెబ్ సైట్లో వెల్లడించాలి. ఈ వివరాలు సరైనవేనని నిర్ధారించిన తర్వాత ఈపీఎఫ్ఓ కార్యాలయం ఆఫీసర్ ఇన్‌చార్జ్ (ఓఐసీ) అనుమతి ఇస్తే.. సదరు వ్యక్తి పీఎఫ్ విత్ డ్రా ప్రక్రియ మొదలవుతుంది. ఈపీఎఫ్ఓ వెబ్‌సైట్‌లో సంబంధిత సబ్ స్క్రైబర్ యూఏఎన్‌లో ఆయన వివరాలు సరిగ్గా ఉన్నా.. ఆధార్ డేటా బేస్‌లో సమాచారం అసంపూర్ణంగా ఉన్నప్పుడే ఈ నిబంధన వర్తిస్తుందని ఈ నెల 17న జారీ చేసిన ప్రకటనలో ఈపీఎఫ్ఓ తెలిపింది. మరణించిన ఈపీఎఫ్ఓ ఖాతాదారుడికి ఆధార్ లేకపోయినా.. ఆ సబ్ స్క్రైబర్ నామినీ ఆధార్.. సిస్టమ్‌లో సేవ్ అవుతుంది. నామినీ సంతకం చేయడంతోపాటు జాయింట్ డిక్లరేషన్ ఫామ్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ నామినీ పేరు చేర్చకుంటే, సంబంధిత సభ్యుడి కుటుంబ వారసుల్లో ఒకరు జాయింట్ డిక్లరేషన్ ఫామ్ మీద అటెస్ట్ చేయించి.. ఇతర కుటుంబ సమ్మతితో పీఎఫ్ మనీ విత్ డ్రా కోసం క్లయిమ్ దాఖలు చేయొచ్చునని గత మార్చి 26న ఈపీఎఫ్ఓ వెల్లడించింది.

# రెండోరోజూ నష్టాల్లో దేశీయ మార్కెట్లు

### రిలయన్స్,ఎయిర్‌టెల్ అమ్మకాలతో నష్టాలు




**న్యూఢిల్లీ,మే28:** దేశీయ సూచీలు వరుసగా రెండో రోజూ కూడా నష్టాలనే మూటగట్టుకున్నాయి. రోజంతా ఒడిదుడుకుల్లోనే కదలాడిన సూచీలు మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాల్లోనే కదలాడాయి. రిలయన్స్, ఎయిర్‌టెల్ వంటి హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలు మార్కెట్‌ను దెబ్బతీశాయి చివరకు 220 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ రోజును ముగించింది. సోమవారం ముగింపు (75,390)తో పోల్చితే దాదాపు 150 పాయింట్ల లాభంతో మంగళవారం ప్రారంభమైన సెన్సెక్స్ నష్టాలోకి దిగింది. రోజంతా లాభనష్టాలు దోబూచులాడాయి. సెన్సెక్స్ మంగళవారం 75,083-75,585 శ్రేణి మధ్యనే కదలాడింది.


# లీజుకు కియా కార్లు.. నెలకు రూ.21,900తో

### హైదరాబాద్‌తోపాటు మరికొన్ని నగరాల్లో అందుబాటులోకి



'కియా లీజ్' పేరుతో ఓ కొత్త కార్యక్రమానికి కియా శ్రీకారం చుట్టింది. ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్‌తో భాగస్వామ్యంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో ఈ లీజింగ్‌ను కియా పరిచయం చేసింది. తొలి దశ కింద హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె నగరాల్లో లీజుకు కియా కార్లు అందుబాటులో ఉండనున్నాయి. లీజు కాలం పూర్తయిన తర్వాత వాహనాన్ని తిరిగి ఇచ్చేయవచ్చు. అవసరాన్ని, ప్రాధాన్యతలనుబట్టి మరో కొత్త మాడల్ కారును మళ్లీ లీజుకు తీసుకోవచ్చు. 'లీజింగ్ మాడల్.. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్నది. భారత్‌లోనూ దీనికి విశేష ఆదరణ లభిస్తున్నది. అందుకే 'కియా లీజ్'ను తీసుకొచ్చాం. దీనివల్ల మా కస్టమర్లు మున్ముందు ఇంకా పెరుగుతారు' అని ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ మైయుంగ్-సిక్ సోన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేష్



'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తీ' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్ తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న నటుడు ఫహద్ ఫాసిల్

మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు. ' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది. అజాగ్రత్త, హైపర్ యాక్టివిటీ, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ (ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం) లక్షణాలు ఏడీహెచ్‌డీ సమస్య ఉన్న వారిలో ప్రధానంగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఉన్నవారు ఎక్కువగా భిన్నమైన రీతిలో ఆలోచిస్తుంటారు. తమకు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు గతంలో కూడా చాలా మంది నటీనటులు చెప్పారు. ంఆఊఆ రుగ్మత అనేది



సాధారణంగా పిల్లలలో గుర్తించబడిన మానసిక రుగ్మతలలో ఒకటి. ఓ వ్యక్తి ఏడీహెచ్‌డీ ఎలా వస్తుందని చెప్పేందుకు నిర్ధిష్ట కారణాలేమి లేవు. ఈ రుగ్మతను దూరం చేసేందుకు థెరపీ, మందులు, మానసిక వైద్య నిపుణులను సంప్రదిండటం చేయాల్సి ఉంటుంది.

# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !





గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా ఈ 'యూఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# జక్కన్న మూవీ కోసం మళయాల నటుడు పృథ్వీరాజ్


## ఎక్స్‌లో వైరల్‌గా మారిన వార్త




మహేశ్‌బాబు హీరోగా దర్శకధీరుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందించనున్న విషయం తెలిసిందే. ఎంబి 29గా ఇది ప్రచారంలో ఉంది. దీనిపై వార్తలు సోషల్ మీడియాలో చక్కెర్లు కొట్టాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఎక్స్‌లో షేర్ అవుతోంది. దీంతో ఈ హ్యాష్ ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రంలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలకపాత్రలో కనిపించనున్నారట. ఈ విషయమై పృథ్వీరాజ్‌ను రాజమౌళి సంప్రదించారని.. ఆయన కూడా ఓకే చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన ఇందులో విలన్‌గా కనిపించనున్నారట. దీనిపై అధికారిక ప్రకటన కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే మహేశ్-పృథ్వీలను ఒకే స్క్రీన్‌పై చూడొచ్చని అభిమానులు ఆశపడుతున్నారు. మలయాళంలో స్టార్‌గా ఎదిగిన పృథ్వీరాజ్ ఇటీవల 'సలార్'తో ప్రేక్షకులకు ఆకట్టుకున్నారు. ఇప్పుడీ చిత్రంతోనూ ఇక్కడ అభిమానులను సొంతం చేసుకోవచ్చని భావించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆయన్ని తీసుకోవడం వల్ల మలయాళంలోనూ సినిమాను ప్రమోట్ చేసుకోవచ్చని చిత్రబృందం ఆలోచించినట్లు టాక్. తాజాగా ఈ సినిమా కాస్టింగ్ డైరెక్టర్ విషయంలో రూమర్స్ రాగా టీమ్ వాటిని ఖండించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటిస్తుందని క్లారిటీ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ.. నటీనటుల ఎంపిక ప్రక్రియ జరుగుతున్నట్లు చెప్పారు. త్వరలోనే సినిమా టైటిల్‌ను ప్రకటిస్తామన్నారు. ఈ సినిమాను 'మహారాజ్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో మహేశ్‌కు సంబంధించిన ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# కృతిశెట్టితో కలసి.. మనమే అంటున్న శర్వానంద్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ÷ూఠజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్షొ ఓజీనిజీపఽ÷ూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ÷ూఠజీసలిజీ 36, ÷ూఠజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ÷ూఠజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.




# 'కుబేర' కోసం ధనుష్ సాహసం

## 10 గంటల పాటు డంపింగ్ యార్డులో

తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ వంటి బ్లాక్ బస్టర్ లు అందుకున్న శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి బ్యాంకాక్ షెడ్యూల్ లో లీకైన ధనుష్, నాగార్జున లుక్‌లకు సినిమాపై అంచానాలు పెంచాయి. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ షూటింగ్‌లో ధనుష్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు. ఈ చిత్ర షూటింగ్ ముంబయిలోని అతి పెద్ద డంప్‌యార్డ్‌లో జరుగుతుండగా.. మూవీలోని సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా



డంప్‌యార్డ్‌లో నటించారని చిత్రయూనిట్ ప్రకటించింది. దీంతో సినిమాపై అతడికున్న డెడికేషన్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సలార్-2 తెరకెక్కించే పనుల్లో ప్రభాస్

## బిజీగా పలు చిత్రాల షూటింగ్




ఏకకాలంలో రెండు మూడు సినిమాలతో ప్రయాణం చేయడంలో ప్రభాస్ రాటుదేలారు. కొన్నేళ్లుగా ఆయన ప్రయాణం అదే తరహాలోనే సాగుతోంది. చేస్తున్న సినిమా పూర్తవ్వక ముందే, మరో సినిమాని పట్టాలెక్కిస్తూ సమాంతరంగా ప్రాజెక్టుల్ని నడిపిస్తున్నారు. ప్రస్తుతం 'రాజాసాబ్' సినిమాలో నటిస్తున్న ఆయన... ఒప్పుకున్న మరో రెండు కొత్త చిత్రాల్నీ ఏకకాలంలో సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ సినిమాని జులైలోనే ప్రారంభించనున్నారు.

దీంతోపాటు, 'సలార్ 2' చిత్రీకరణకీ ప్రభాస్ పచ్చజెండా ఊపారు. వచ్చే నెల నుంచి ప్రభాస్ లేకుండానే 'సలార్2' చిత్రీకరణని మొదలు పెట్టనున్నారు. ఆయన జులై నుంచి ఈ సినిమా చిత్రీకరణలో పాల్గొనున్నట్టు తెలిసింది. అంటే ఒకే నెలలో రెండు సినిమాలు షురూ అవుతాయన్నమాట. మరోవైపు 'రాజాసాబ్' చిత్రీకరణనీ పూర్తి చేయనున్నారు. ఈ ఏడాదిలోనే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానీ మొదలు పెడతారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com